# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం | 23 నవంబర్ 2023 | పేజీలు: 10




## అక్రమ డబ్బు మద్యం పంపిణి జరుగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలి



**సూర్యాపేట నవంబర్ 22 మనం ప్రతినిధిః** అసెంబ్లీ ఎన్నికల సమయంలో కావడంతో వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఓటర్లకు అక్రమంగా డబ్బు, మద్యం పంపిణి చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, సక్రమంగా పోలింగ్ నిర్వాహణకు పటిష్టంగా జరిగేలా చూడాలని డీఈసి నీతిష్ వ్యాస్ అన్నారు. బుధవారం ఢీల్లీ నుండి ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా అధికారులతో విడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... నూతన ఓటర్లకు ఓటర్ గుర్తింపు కార్డుల పంపిణి సకాలంలో జరిగేలా, జిల్లా చివరి ఓటర్ వరకు తప్పని సరిగా ఓటర్ సమాచారం స్లిప్పులను పంపిణి చేసేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. గుర్తింపు కార్డుల పంపిణి మిగతా 2లో...

జనసేన పార్టీ
JANASENA PARTY



# పవన్ రాకతో... బలం చేకూరేనా...?



**సూర్యాపేట నవంబర్ 22 మనం ప్రతినిధిః** భారతీయ జనతా పార్టీ గెలుపుకోసం సూర్యాపేట అసెంబ్లీ సెగ్మెంట్‌లో...... పడరాని పాట్లు పడుతుంది. 2018 ఎన్నికల్లో ఈ నియోజకవర్గం నుండి అభ్యర్థిగా పోటీచేసిన సంకినేని వెంకటేశ్వర్రావు------ ఓట్లు రావడం జరిగింది. దీంతో ఆ ఎన్నికల్లో ఆయన మూడవ స్థానానికే పరిమితం అయ్యారు. గత ఎన్నికల్లో ఓటమిని చవిచూసిన అభ్యర్థి సంకినేనికే తాజాగా జరుగున్న సార్వత్రిక ఎన్నికల్లో కూడా భారతీయ జనతా పార్టీ తమ అభ్యర్థిగా సూర్యాపేట సెగ్మెంట్‌నుండి బరిలోకి దింపింది. గడిచిన 5 సంవత్సరాల కాలంలో.... కమలం పార్టీ ఈ నియోజకవర్గంలో చెప్పుకోదగినంతగా బలాన్ని చేకూర్చుకోలేకపోయిందనే విమర్శలు లేకపోలేదు.... రాష్ట్ర వ్యాప్తంగా కమలం బలం పెరిగినట్లు ఆ పార్టీ అగ్రనాయకులు చెబుతుంటే సూర్యాపేట సెగ్మెంట్‌లో మాత్రం ఆ పార్టీ పరిస్థితి ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని చెప్పవచ్చు. తాజాగా జరుగబోయే ఎన్నికల్లో మిగతా 2లో...

- కమలం అభ్యర్థి మల్లగుల్లాలు
- పవర్ స్టార్ రాకపైన కొండంత ఆశలు
- బండి సంజయ్ సభ భాజాపాకు మేలు చేసేనా
- అఃతర్మథనంలో కాషాయ శ్రేణులు
- పేట సెగ్మెంట్‌లో పార్టీ క్యాడర్ అయోమయం
- నియోజకవర్గంలో గెలుపుకై కసరత్తులు

## తెలంగాణలో కరెంట్ గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదుః కేటీఆర్



- దేశాన్ని రాష్ట్రాన్ని 55 సంవత్సరాలు వాళ్ల చేతులో పెట్టాం ఎం అభివృద్ధి జరిగింది
- డిసెంబర్ 30న ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని చందర్‌రావుని అందర్నీ బస్సు ఎక్కి పంపిద్దాం

**కోదాడ, నవంబర్22(మనం, న్యూస్)ః** తెలంగాణలో కంరెట్ గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదని రాష్ట ఐటీశాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలో కోదాడ ఎమ్మెల్యే బొల్ల మల్లయ్యయాదవ్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడలో బీఆర్ఎస్ ఓటే వేస్తే గవర్నమెంట్ పాలిటెక్నికల్, నర్సింగ్ కళాశాల ఐటేక్ బస్టాండ్ హైటేక్ స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటు చేస్తామన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుబంధు, రైతు బీమా, దళిత బంధు, బీసీ బంధు, కేసీఆర్ కిట్టు పెన్షన్లు, షాదిముబారక్, కళ్యాణలక్ష్మి వంటి స్కీములను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనన్నారు. రూ. 1200ల గ్యాస్ సిలిండర్‌ని రూ. 400కే ప్రజలకు అందిస్తామన్నారు. రైతు బంధు పదివేల నుండి రూ. 16వేలకు పెంచినామన్నారు. రేషన్ కార్డు లేని ప్రతి ఒక్కరికి జనవరి మాసంలో కొత్త రేషన్ కార్డులను అమలు చేస్తామన్నారు. రేషన్ దుకాణాలలో ప్రతి ఒక్కరికి సన్నబియ్యాన్ని అందిస్తా మన్నారు. రాష్ట్ర ఏర్పడంగానే కోదాడ నియెజకవర్గం అభివృద్ధికి రూ. 100కోట్లు కేటాయిస్తామన్నారు. రాష్ట్రం ఏర్పడాగానే శశిధర్‌రెడ్డికి రాష్ట్రస్థాయిలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఎన్టీఆర్ చెయ్యలేని పనిని ఆయన శిశ్యుడుగా కేసీఆర్ చేస్తున్నారన్నారు. కోదాడ పట్టణ రహదారిలో సెంట్రల్ లైటింగ్ మొక్కలతో పట్టణం కళకళాడుతుం దన్నారు. కోదాడలో బీఆర్ఎస్ ఓటే వేస్తే గవర్నమె ంట్ పాలిటెక్నికల్, నర్సింగ్ కళాశాల ఐటేక్ బస్టాండ్ హైటేక్ స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటు చేస్తామన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఆకలి చావుల రాజ్యం అని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీలు, జడ్పీటీసీలు, మార్కెట్ ఛైర్మన్‌లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే ఇందిరామరాజ్యం సాధ్యం

- తెలంగాణను అప్పుల పాలు చేశాడు కేసీఆర్
- అహంకారి ముఖ్యమంత్రి కేసీఆర్ ను పక్కకు పెట్టాల్సిన అవసరం ఉన్నది
- తెలంగాణ సర్కార్‌లోని మంత్రులు ఎమ్మెల్యేలు బూస్కాములు, సాండ్ స్కాముల్లో ఉన్నారు
- తెలంగాణను ఐదు లక్షల కోట్లు అప్పు చేసిన ఘనత కేసీఆర్‌కె దక్కుతుంది
- నరేంద్ర మోడీ, కేసీఆర్‌లు ధరలను పోటీపడి పెంచుతున్నారు
- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీలను అమలు చేసి తీరుతాం
- కాంగ్రెస్ ప్రజా భరోసా సభలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే



**నల్గొండ -నవంబర్ 22 (మనం ప్రతినిధి):** కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్రంలో ఇందిరామరాజ్యం ఎసిసి అధ్యక్షులు మల్లికార్జున కార్గే అన్నారు మంగళవారం నల్గొండ పట్టణంలోని బైపాస్ రోడ్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా భరోసా సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది చాలా ముఖ్యమైన ఎన్నికలు అని నల్గొండ కు చాలా గొప్ప చరిత్ర ఉందన్నారు. ఢిల్లీలో కూర్చున్న ప్రధాని నరేంద్ర మోడీ ఫామ్ హౌస్ లో కూసున్న సీఎం కేసీఆర్ ఇద్దరూ ఒకటే అన్నారు. నిత్యవసర వస్తువుల ధరలను పెంచడంలో నరేంద్ర మోడీ కేసీఆర్ లు పోటీపడి పెంచుతున్నారని అన్నారు. దేశాభివృద్ధి కోసం ఎన్నో గొప్ప సేవలు చేసిన స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీని కూడా కేసీఆర్ విమర్శిస్తూ ఉన్నారని అన్నారు. ఇందిరా గాంధీ తెలంగాణలోని మెదక్ నుండి ఉత్తర ప్రదేశ్ లోని రాయి బరేలి నుండి ఎంపిక పోటీ చేసి గెలిచారని అన్నారు. తెలంగాణ మీద ఉన్న ప్రేమతో ఆమె రాయి బరేలి స్థానానికి రాజీనామా చేశారని అన్నారు. ఇందిరా గాంధీ హయంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు కట్టడం వల్ల 2 లక్షల ఎకరాలకు సాగునీరు అందింది అని అన్నారు. ఇందిరాగాంధీ 20 సూత్రాల ప్రణాళిక అమలు చేసి దేశంలో పేదరిక నిర్మూలనకు కృషి చేశారని కొనియాడారు. బ్యాంకుల జాతీయకరణ, గరివి హటావో వంటి మంచి కార్యక్రమాలు దేశంలో మిగతా 2లో...

## కాంగ్రెస్ పార్టీతోనే ఇందిరామరాజ్యం సాధ్యం

(మొదటి పేజి తరువాయి)



చేపట్టారని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో మంచి పంటలు రైతుల గిట్టుబాటు ధరలు పేదలకు ఇల్లు గిరిజనకు నీళ్లు అందాయన్నారు. గ్రీన్, వైట్ రెవల్యూషన్ లు ఇందిరాగాంధీ హయంలోనే వచ్చాయని ఆ సమయంలో సీఎం కేసీఆర్ ఎక్కడ ఉన్నాడని ప్రశ్నించారు. సోనియాగాంధీ ఏ ఆశయంతో తెలంగాణ ఇచ్చారో ఆశయాన్ని నెరవేర్చడంలో కెసిఆర్ వైశాల్యం చెందారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని మంత్రులు ఎమ్మెల్యేలు భూమాఫియా సాండ్ మాఫియా మైనింగ్ మాఫియాలో ఇరుక్కుపోయి ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఐదు లక్షల కోట్ల అప్పులు చేశారని అన్నారు. తెలంగాణలో ఒక లక్ష 40 వేల రూపాయల అప్పు ఉందని అన్నారు. రెండు లక్షల పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్న సీఎం కేసీఆర్ భర్తీ చేయడం లేదని విమర్శించారు. నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటూ పేపర్ లీకేజీలు చేస్తున్నారని ఆరోపించారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించి వేరే విధంగా కేసీఆర్ వాటిని ఉపయోగించుకుంటున్నారని విమర్శించారు. దళిత వ్యతిరేకి అని ఆరోపించారు. బిజెపి బీఆర్ఎస్ ఎంఐఎం మూడు పార్టీలు ఒకటేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తెలంగాణలో తెలంగాణలో మొదటి క్యాబినెట్ మీటింగ్ లోనే ఆరు గ్యారెంటీ స్కీములను అమలు చేస్తామన్నారు. మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు నెలకు 2500, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసా కింద ప్రతి రైతుకు సంవత్సరానికి ఎకరానికి 15000 ఇస్తామన్నారు. భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేస్తామన్నారు. పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ప్రతినెలా ఇస్తామన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు 25 గజాల ఇళ్ల స్థలం ఇస్తామన్నారు. ప్రతి మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ ను ఏర్పాటు చేసి పేద పిల్లలకు ఉచితంగా విద్య అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మాణిక్రావు ఠాక్రే, జమ్మూ కాశ్మీర్ పిసిసి అధ్యక్షులు వికర్ రసూల్ వాని,నల్గొండ భువనగిరి ఎంపీలు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షులు ఏమే హఫీజ్ ఖాన్, జడ్పిటిసిలు పాశం రామ్ రెడ్డి, వంగూరి లక్ష్మయ్య, శాసనమండలి మాజీ డిప్యూటీ స్పీకర్ నేతి విద్యాసాగర్, డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ బొడ్డుపల్లి లక్ష్మి,నాయకులు బురి శ్రీనివాస్ రెడ్డి, బషరుద్దిన్, ఎండి సమాద్, ఎండి ఇబ్రహీం అలీ, సంకు ధనలక్ష్మి పాల్గొన్నారు.

## అక్రమ డబ్బు మధ్యం పంపిణి జరుగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజి తరువాయి)

నివేదిక వివరాలను సమర్పించాలన్నారు. అభ్యర్థులు తప్పని సరిగా ఇంటి నుండి ఓటు హక్కు వినియోగించుకోవాలని, అత్యవసర సేవల పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల జాబితా వివరాలను అందజేయాలన్నారు. ర్యాండమైజేషన్ పూర్తి చేసిన ఈవిఎం యంత్రాలకు కమీషనింగ్ ప్రక్రియ ప్రారంభించాలన్నారు. ఎన్నికల తనిఖీలలో భాగంగా నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమీషన్ నిర్ధేశించిన మార్గ దర్శకాలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. సి విజిల్ యాప్ వినియోగంపై విస్తృత ప్రచారం కల్పించాలని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారం, సమావేశాలు, సభల నిర్వహణకు సంబంధించిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థుల నుంచి వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు అనుమతులను ముంజురు చేయాలని, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే పిర్యాధులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎస్ వెంకట్రావ్, అధనపు కలెక్టర్ ప్రియాంక, ఎంసిసి నోడల్ అధికారి డిఎఫ్ఓ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# పవన్ రాకతో..... బలం చేకూరేనా...?

(మొదటి పేజి తరువాయి)

విజయం కోసం సంకినేని వెంకటేశ్వర్రావు నియోజకవర్గంలో ముమ్మరంగా ప్రచారం చేస్తు వస్తున్నారు.... పార్టీ క్యాడర్ను కూడా సెగ్మెంట్ వ్యాప్తంగా ప్రచారం కొనసాగించేలా చర్యలు తీసుకుంటున్నారు.... నియోజకవర్గంలో పార్టీ బలాన్ని పెంచేందుకు ఇటీవల కమలం పార్టీకి చెందిన అగ్రనేతలు జిల్లాలో పర్యటనలు చేశారు... ముఖ్యంగా హోంమంత్రి అమిత్షా లాంటి అగ్రశేణి నాయకుడు సైతం వచ్చి వెళ్లారు..... ఇదిలా ఉండగా బాజాపాతో.... పొత్తుపెట్టుకున్న జనసేన పార్టీ అధినేత ప్రముఖ సినీ నటుడు పవన్కళ్యాన్ గురువారం సూర్యాపేట మున్సిపల్ పట్టణంలో రోడ్షో చేసేందుకు రానున్నారు. దీంతో పాటు బిజెపి రాష్ట్ర పార్టీ మాజీ అధ్యక్షుడు కరీంనగర్ ఎంపి బండి సంజయ్కూడా ప్రచారం నిర్వహించేందుకు విచ్చేస్తున్నట్లు సమాచారం...... ఇదిలా ఉండగా పవన్ బండి సంజయ్ పర్యటనల మేర అభ్యర్థి సంకినేని వెంకటేశ్వర్రావు కొండంత ఆశలు పెట్టుకున్నారు..... వారి పర్యటన అభ్యర్థి విజయానికి మరింత సులభం కానున్నదనే అభిప్రాయం ఆ పార్టీ శ్రేణుల నుండి బలంగా వినిపిస్తుండటం గమనార్హం.... ఇదిలా ఉంటే ఇటీవల కేంద్రప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు ముఖ్యంగా రైతుల వ్యవసాయ బావుల మోటర్లకు మీటర్లు అనే పద్ధతికి బిజెపి తెరలేపడంతో గ్రామాలలో అన్నదాతల ఓట్లు బాజాపాకు గండీ పడే అవకాశం లేకపోలేదు.... కాంగ్రెస్ పార్టీ ఇటీవల బాజాపా, బిఆర్ఎస్ ఒక్కతాటి ముక్కలేనని కేసిఆర్ అవినీతిని కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ఎందుకు చర్యలు తీసుకోవడంలేదనే ప్రశ్నను ప్రతి సభలో కాంగ్రెస్ పార్టీ ప్రజల దృష్టికి తీసుకురావడం కూడా కాషాయ పార్టీ సమాధానం చెప్పలేని పరిస్థితి ఏర్పడిందని కొంతమంది కమలనాధులే చెవులు కొరుక్కుంటున్నారు...... ఏది ఏమైనా సూర్యాపేట అసెంబ్లీ సెగ్మెంట్ ఏర్పడిన నాటినుండి ఈ నియోజకవర్గంలో భాజాపా పాగ వేసేందుకు విశ్వప్రయత్నాలే చేస్తుంది..... ఈ సారి కూడా తమదైన శైలీలో ప్రజలను ఆకుట్టుకునే పనిలో పడ్డారు. రాబోయే రోజుల్లో పేట నియోజకవర్గ ప్రజలు ఏపార్టీ వైపు మొగ్గుచూపి విజయాన్ని కట్టబెడతారో వేచి చూడాలి మరి.....

# తెలంగాణలో కాంగ్రెస్ సునామి సృష్టిస్తుంది

- హుజూర్నగర్లో భారీ మెజార్టీతో గెలుస్తా
- ఎంపీ ఉత్తమ్కుమార్రెడ్డి
- కాంగ్రెస్లో ఆగని చేరికుల

**హుజూర్నగర్,నవంబర్22,మనంన్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ 70స్థానాలకు పైగా గెలిచి సునామి సృష్టించి అధికారంలోకి వస్తుందని ఎంపీ ఉత్తమ్కుమార్రెడ్డి అన్నారు. హుజూర్నగర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల నుండి బీఆర్ఎస్ ముఖ్యప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, ఎంపీటీసీలు, వార్డుమెంబర్లు, సోసైటి డైరెక్టర్లు, మార్కెట్ కమిటీచైర్మన్లు, ఉద్యమకారులు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్లో చేరుతున్నారు. తాజాగా హుజూర్నగర్ పట్టణానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు పానుగంటి వెంకన్న, బీఆర్ఎస్ ముఖ్యనాయకులు పిట్టల రవి వారి అనుచరులతో కలిసి ఎంపీ ఉత్తమ్కుమార్రెడ్డి సమక్షంలో ఆయన నివాసంలో బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్లో చేరారు.



పార్టీలో చేరిన వారికి ఎంపీ ఉత్తమ్కుమార్రెడ్డి కండువాలు కప్పిన అనంతరం మాట్లాడుతూ.... హుజూర్నగర్ నియోజకవర్గంలో 50వేల మెజార్టీతో గెలుస్తానని కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి సుముచిత స్థానం కల్పిస్తానని ముఖ్యనాయకులు, కార్యకర్తలు కొత్తగా వచ్చిన వారిని కలుపుకుని కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. హుజూర్నగర్ నియోజకవర్గం అవినీతి అక్రమాలకు అడ్డగా మారిందని తన హయాంలో జరిగిన అభివద్దే తప్ప బీఆర్ఎస్ పాలనలో జరిగింది ఏమి లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ, రాహుల్ గాంధీల నాయకత్వంలో కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా 6గ్యారెంటి స్కీంలు అధికారంలో వచ్చిన మొదటి నెలలోనే అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్కుమార్దేశ్ముఖ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్, మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, ముఖ్యనాయకులు యరగాని నాగన్న, అల్లం ప్రభాకర్రెడ్డి, సాముల శివారెడ్డి, దొంతగాని శ్రీనివాస్గౌడ్, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి, ఎండీ. నిజాముద్దిన్, ఈడుగంటి సుబ్బారావు, దొంగరి వెంకటేశ్వర్లు, కుందూరు శ్రీనివాస్రెడ్డి,రెక్కల ఆదినారాయణరెడ్డి, గల్లా వెంకటేశ్వర్లు, ఎస్కే. సైదా, కౌన్సిలర్లు కస్తాల శ్రావన్కుమార్, కోతి సంపత్రెడ్డి, వేముల వరలక్ష్మీనాగరాజు, వెలిదండ సరితవీరారెడ్డి, కారెంగుల విజయవెంకటేశ్వర్లు, అమరబోయిన సతీష్, వీర్లపాటి గాయత్రిభాస్కర్, యడ్ల విజయ్, కడియాల రామకృష్ణ, కోలపూడి యోహాన్, కుక్కడపు మహేష్, ఎస్కే. సైదా తదితరులు పాల్గొన్నారు.

# అనుష్టాన స్టీమ్ బాత్ న్యాచురోపతి ప్రారంభం



**హుజూర్నగర్,నవంబర్22,మనంన్యూస్:** హుజూర్నగర్ పట్టణంలోని వాసవి భవన్ వద్ద అనుష్టాన యోగా శిక్షణ కేంద్రం గురుజీ తమ్మర నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన అనుష్టాన స్టీమ్ బాత్ న్యాచురోపతి ని బుధవారం సీనియర్ సివిల్ జడ్జి శ్యామ్కుమార్ ప్రారంభించారు. స్టీమ్ బాత్ వలన రక్తప్రసరణ, బ్లడ్ ప్రెజర్, స్ట్రెస్ రిలీఫ్, చర్మసౌధర్యం, కీళ్ళనొప్పుల విముక్తి కలిగి రోగనిరోధక శక్తి పెరుగుతుందని నిర్వహకులు నర్సింహారెడ్డి తెలిపారు. ఇట్టి అవకాశాన్ని హుజూర్నగర్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్గౌడ్, కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వర్రావు, వీర్లపాటి రమేష్, చక్రాల నాగేశ్వర్రావు, యోగా టీం సభ్యులు పాల్గొన్నారు.

# కిడ్నాప్ రాజకీయాలు కాంగ్రెస్ సంస్కృతి

- ఓడిపోతానన్న భయంతో ఉత్తమ్ అసత్య ఆరోపణలు
- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



**హుజూర్నగర్,నవంబర్22,మనంన్యూస్:** ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతో ఎంపీ ఉత్తమ్కుమార్రెడ్డి దిగజారుడు రాజకీయాలకు తెరలేపి అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... హుజూర్నగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి జనసర్వే నిర్వహిస్తున్న చాణుక్య సర్వే టీం మేనేజర్ రామస్వామిని ఎంపీ ఉత్తమ్కుమార్రెడ్డి కొనుగోలు చేసి అతని ద్వారా తనపై కిడ్నాప్ కేసు అక్రమంగా పెట్టించి ఉత్తమ్కుమార్రెడ్డి నీతివాలిన రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. చాణుక్య సర్వేటీం మేనేజర్ రామస్వామి బీఆర్ఎస్ పార్టీకి సర్వే చేస్తూనే కాంగ్రెస్ పార్టీకి కూడా సర్వే చేస్తున్న విషయం తెలుసుకుని అతనిని అడగగా సంబంధం లేకుండా సమాధానాలు చెప్పడంతో రామస్వామిని నిలదీసిన మాట వాస్తవమని మా పార్టీకి సంబంధించిన అంతర్గత విషయాలు మొత్తం తెలుసుకుని అవతల వారికి అందిస్తున్నారని భావించి అతనిపై స్టేషన్లో ఫిర్యాదు కూడా చేశామన్నారు. ఈ ఎన్నికల్లో ఉత్తమ్కుమార్రెడ్డి ఓడిపోతున్నామన్న ప్రస్టేషన్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ మహిళ కార్యకర్తలపై వారి అనుచరులతో దాడులు చేయిస్తున్నారని, ఎన్నికలు ప్రశాంతంగా జరగకుండా కుట్రలు చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సంయవనం పాటించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని కోరారు.

**కేటీఆర్ రోడ్ షోను విజయవంతం చేయాలి....** ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో జరగనున్న మంత్రి కేటీఆర్ రోడ్ షో ను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పిలుపునిచ్చారు. మంత్రి కేటీఆర్ హైదారాబాద్ నుండి హుజూర్నగర్కు హెలికాఫ్టర్ ద్వారా చేరుకుని ఉదయం 10గంటలకు స్థానిక అడ్డరోడ్డులో ప్రసంగించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల నుండి బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు, కేటీఆర్ అభిమానులు తరలి రావాలన్నారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిలు సంపన్న వర్గాల పార్టీలు

## బహుజనుల రాజ్యాధికారం కోసమే పుట్టిన పార్టీ బిఎస్పీ

- అంబేద్కర్, కాన్షిరాం ఆశయాలతో ముందుకెళుతున్నాం
- జానయ్యపై దాడి అగ్రకులాల అహంకారానికి అద్దం పడుతుంది
- ఆర్ఎస్ ప్రవీణ్‌కూమార్ నేతృత్వంలో తెలంగాణలో అధికారం చేపడతాం
- బిఎస్పీ ఎన్నికల ప్రచార సభలో ఆ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయవతి



**సూర్యాపేట నవంబర్ 22 మనం ప్రతినిధి:** దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు సంపన్న వర్గాలకు కొమ్ముకాస్తు ప్రజలను దోచుకుంటున్నారని, బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు యూపి మాజీ ముఖ్యమంత్రి మాయావతి విమర్శించారు. బుధవారం ఆ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లా కేంద్రంలోని గాంధీనగర్‌లో నిర్వహించిన బహుజన రాజ్యాధికార సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ...... తెలంగాణ రాష్ట్రంలో నియంతృత్వ పాలనకు చరమగీతం పాడి బహుజనుల రాజ్యాధికారం కోసం ఆర్ఎస్ ప్రవీణ్ కూమార్ నేతృత్వంలో ముందుకు పోతున్నామ న్నారు. బడుగు బలహీన వర్గాలు రాజ్యాధికారం కోసమే పుట్టిన పార్టీ బిఎస్పీ అని తెలిపారు. డా. బాబాసాహెబ్ అంబేద్కర్, సమాజ్‌వాది పార్టీ వ్యవస్థాపకుడు కాన్షీరామ్ ఆశయాలతో ముందుకెళు తున్నామని అన్నారు. స్వాతంత్ర్యం ఏర్పడిన నాటి నుండి ఏ రాష్ట్రంలోనైన అగ్రకులాల అధిపత్యం కొనసాగుతుందని, ముఖ్య ంగా రాజకీయంగా బలహీనవర్గాలను అణగదొక్క డంలో కాంగ్రెస్, బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ప్రయత్నిస్తున్నాయని ప్రశ్నిస్తే బహుజనులపై భౌతిక దాడులకు సైతం దిగుతున్నారని, దీనికి నిదర్శనమే మొన్న జరిగిన వట్టె జానయ్యపై దాడిఘటన అద్దంపడుతుందని అన్నారు. దీంతో ఒక బిసి నాయకుడు ఎదుగుదలను చూసి ఓర్వలేని అగ్రకుల పాలకులు భౌతిక దాడులకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వీటంన్నింటిని అధిగమించాలంటే బహుజనులు స్వయంపాలన చేయాలని, రాజకీయం గా ఎదుగుతేనే బలహీన వర్గాలు అభివృద్ధి చెందుతా యని గుర్తు చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కూమార్ తన ఐపిఎస్ ఉద్యోగానికి రాజీనామ చేసి బలహీన వర్గాలకు రాజ్యాధికారం కోసం నడుంబిగించారని రాబోయే రోజుల్లో తెలంగాణలో బిఎస్పీ అధికారం దిశగా అడుగులు పడుతున్నాయని, ఆర్ఎస్ ప్రవీణ్ కూమార్ రాష్ట్రంలో ఎంతో మంది బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు చెందిన నాయకులను చైతన్యవంతులను చేసి పోటీలోకి దింపారని అన్నారు. సూర్యాపేట, నకిరేకల్ నియోజవకర్గాలలో బహుజన సమాజ్ పార్టీ నుండి ఎమెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వట్టె జానయ్యయాదవ్, ప్రియదర్శినలను భారీ మేజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ ంలో ఆ పార్టీ నాయకులు బద్ధం ఆశోక్‌రెడ్డి, గండూరి కృపాకర్, వట్టె రేణుక, అన్నెపర్తి రాజేష్, చాంద్ పాషా, మీర్ అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

**బిఎస్పీ మద్దతుగా టిడిపి**

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సూర్యాపేట నియోజకవర్గంలో పోటీ చేస్తున్న బిఎస్పీ అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్‌కు బుధవారం తెలుగుదేశం పార్టీ మద్దతు తెలుపుతున్నట్లు ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ నాతాల రామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భ ంగా బిఎస్పీ అభ్యర్థి వట్టె జానయ్యను కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి తమ మద్దతను తెలియజేశారు.

# బిఆర్ఎస్ పార్టీకి వలసల జాతర



**సూర్యాపేట టౌన్ నవంబర్ 22 మనం న్యూస్:** మంగళవారం సిఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రజా ఆశీర్వాద సభతో బిఆర్ఎస్ పార్టీకి నూతన జోష్ కనిపిస్తుంది. ఇందులో భాగంగానే మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి బుధవారం పట్టణంలో సుడిగాలి పర్యటనలు చేస్తు ఇతర పార్టీల నాయకులను గులాబి పార్టీలోకి చేర్చుకుంటున్నారు. మాజీ కౌన్సిలర్, ఉద్యమ నాయకుడు గండూరి రమేష్ సతీమణి 38వ వార్డు కౌన్సిలర్ గండూరి రాధిక మంత్రి సమక్షంలో చేరారు. అదే విధంగా సూర్యాపేట మాజీ శాసన సభ్యుడు అనుమూలపురి పరందాములు కూమారు డు రవిబాబు కాంగ్రెస్ పార్టీని వీడి తన అనుచరగణ ంతో బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్‌తో పాటు కాంగ్రెస్, బిజెపి,



బిఎస్పీ లకు చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి చేతులమీదుగా బిఆర్ఎస్ కండువకప్పుకున్నారు.

**మంత్రి సతీమణి ఎన్నికల ప్రచారం**

జిల్లా కేంద్రంలోని 23వ వార్డు లో మంత్రి గుంటకండ్ల సతీమణి సునీత బుధవారం ఆ వార్డు కౌన్సిలర్ వల్దాస్ సౌమ్యతో కలిసి ఇంటి ంటికి బిఆర్ఎస్ పార్టీ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ...... గత తొమ్మిన్నర సంవత్సరాలుగా జరుగుతున్న నియోజకవర్గ అభివృద్ధిని, ప్రతి కుటుంబానికి ఏదోఒక సంక్షేమం అందిస్తున్న సిఎం కేసిఆర్ ప్రభుత్వానికి మూడవ సారి కూడా ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. అంతేకాకుండా బిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన మ్యానిఫేస్టోకు సంబంధించిన సంక్షేమ ఫలాల అమలు గురించి గడపగడపకు వివరించారు. ఈ ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం**

ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ప్రజాఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసిఆర్ ఆటో డ్రైవర్ కార్మికులకు రూ. 700 గల ఫిట్ నెట్, రూ. 500 గల పర్మిట్‌లను ప్రభుత్వం అధికారంలోకి రాగానే మాఫి చేస్తామని హామి ఇవ్వడంతో బుధవారం పట్టణంలోని ఆటో కార్మికుల సంఘం ఆధ్వర్యంలో సిఎం కేసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు




**భువనగిరి, నవంబర్ 22 (మనం న్యూస్):** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బుధవారం నాడు ఢిల్లీ నుండి కేంద్ర ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమీషనర్ నితీష్ వ్యాస్ ఎన్నికల ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్పులు, బ్యాలెట్ పత్రాల ముద్రణ, ఈవిఎం యంత్రాల కమీషనింగ్, హెూమ్ ఓటింగ్, పోలింగ్ సిబ్బంది శిక్షణ, రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల ఏర్పాట్లు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఏ.భాస్కరరావు పాల్గొన్నారు.

## కోదండరాం వాహనం తనిఖీ



**తిరుమలగిరి, నవంబర్22 (మనం న్యూస్):** శాసనసభ ఎన్నికల సందర్భంగా మండల కేంద్రంలోని ఈదుల పర్రెతండా సమీపం లో ఏర్పాటు చేసిన ఎస్ఎస్ టి బృందం బుధవారం తెలంగాణ జనసమితి పార్టీ వ్యవస్థాపకులు కోదండరాం వాహనాన్ని తనిఖీ చేశారు. జనగాం జిల్లా తిరుమలగిరి మండల కేంద్రం వైపు వెళ్తున్న వాహనాన్ని ఆపీ పరిశీలించారు. ఈతనిఖీలో ఎస్ఎస్‌టీ టీం లీడర్ జాన్‌మహ్మద్, వీరన్న, జమేధార్, రమేష్, తనిషా, సురేష్ తదితరులు ఉన్నారు.

## ప్రైవేటు టీచర్ల మద్దతు బిఆర్ఎస్‌కే



**తుంగతుర్తి నవంబర్ 22 మనం న్యూస్:** ఈ నెల 30వ తేదీన జరిగే సార్వత్రిక పోటీ చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికే మద్దతుపలుకుతున్నట్లు ప్రైవేటు టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గొపగాని లింగమూర్తి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని మేరీ మదర్ పాఠశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... టిపిటి ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ షబ్బీర్ ఆదేశానుసారం బిఆర్ఎస్‌కు మద్దతుతెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఇటివల మంత్రి కేటిఆర్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తానని హామి ఇవ్వడంతో పాటు ప్రతి ప్రైవేటు ఉపాధ్యాయునికి రూ. 12వేల వేతనం, ఈఎస్సై, ఈపిఎఫ్, హెల్త్ కార్డులు, ఇన్సరెన్స్ వంటి తదితర అంశాలపై సానుకూలంగా స్పందించడంతో మద్దతు పలకడం జరిగిందనిఅన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం, తుంగతుర్తి, తిరుమలగిరి, మద్దిరాల, నూతనకల్, అర్వపల్లి మండలాల అధ్యక్షులు వేణుగోపాల్, చారీ, మల్లేష్, యశ్వంత్, సురేష్, నాగరాజు, సతీష్, వీరమల్లు, సుకన్య, అనిత, సంధ్య, శంకరయ్య, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభను విజయవంతం చేయండి



**తిరుమలగిరి నవంబర్ 22 మనం న్యూస్:** మండల కేంద్రంలో ఈ నెల 24న కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి మందుల సామేల్ గెలుపుకోసం నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కర్నాటక ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎన్నికల అబ్జర్వర్ నారాయణ స్వామి పిలుపు నిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మట్లాడుతూ.... హస్తం పార్టీ తీసుకువచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలే పార్టీని గెలిపిస్తాయని అన్నారు. రాష్ట్రంలో 75 నుండి 80 సీట్లు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని అన్నారు. ఈ ప్రాంతంలో సాండ్ ల్యాండ్ మాఫియా నడుస్తుందని, దీనిని ప్రాలద్రోలేందుకు ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్‌ను గెలిపించాలని అన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, గుడిపాటి నర్సయ్య, కిరణ్, రాజయ్య, కృష్ణరెడ్డి, నరేష్, యాదగిరి, లక్ష్మయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు .

## ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం



**జాజిరెడ్డిగూడెం,నవంబర్22(మనం న్యూస్):** తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ మూడోసారి హ్యాట్రిక్ సాధించాలని జాజిరెడ్డిగూడెం జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురడం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బైరబోయిన సునితరామలింగయ్య, ఎంపీటీసీ కనుకు పద్మశ్రీనివాస్, దేవాలయ ఛైర్మన్ చిల్లంచర్ల విద్యాసాగర్, నరేష్, ప్రభాకర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉర్సు ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి

### – వక్ఫ్ ప్రొటెక్షన్ కమిటీ ఆఫీషియల్ మెంబర్ ఎండీ ఇంతియాజ్ అహ్మద్



**భువనగిరి, నవంబర్ 22 (మనం న్యూస్):** భువనగిరి పట్టణంలో ఈనెల 25వ తేదీ నుండి జరిగే ఉర్సు ఉత్సవాలకు దర్గాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు సదుపా యాలు కల్పించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కి యాదాద్రి భువనగిరి జిల్లా వక్ఫ్ ప్రొటెక్షన్ కమిటీ ఆఫీషియల్ మెంబర్ ఎండీ ఇంతియాజ్ అహ్మద్ బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భువనగిరి పట్టణంలో ఈనెల25 నవంబర్ నుండి డిసెంబర్ 3వరకు ఉర్సు ఉత్సవాలు జరుగుతాయని అందులో భాగంగా 25వ తేదిన స్థానిక గంజ్ మైమన్ మసీదు నుండి గంధం ప్రారంభం అవుతుంది. 27వ తేదిన ఈద్గా లోని హాజీ ఉల్ హరమైన్ దర్గా గంధం స్థానిక కుమ్మరి వాడ నుండి సాయంత్రం 6:00 గంటలకు మొదలుకొని ఈద్గా వరకు చేరుకుంటుంది. 28వ తేదిన జమాలే బహార్ దర్గా గంధం సాయంత్రం గంజ్ మసీదు నుండి ప్రారంభం అవుతుందని అలాగే 29వ తేదీ డిపారాధన పంఖ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. 29వ తేదిన బుర్హానియా దర్గా గంధం స్థానిక గంజ్ మసీదు నుండి సాయంత్రం మొదలుకొని కిసాన్ నగర్ బుర్హానియా దర్గా వరకు కొన సాగుతుందని అన్నారు. డిసెంబర్ 1వ తేదిన సొంటే పీర్ దర్గా గంధం సాయంత్రం స్థానిక ఆర్ బి నగర్ నుండి హైదరాబాద్ చౌరస్తా వరకు కొనసాగుతుంది. డిసెంబర్ 2వ తేదిన లాల్ షా వలి బాబా రహేమతుల్లా అలై గంధం ఊరేగింపు సాయంత్రం స్థానిక మసీదు నుండి సమద్ చౌరస్తా వరకు కొనసాగుతుంది. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ పైన తెలిపిన తేదీలలో ఉర్సు ఉత్సవాలకు ప్రత్యేక నిధులు కేటాయించి ఉత్సవాలు జరిగే దర్గాల వద్ద మొరం మట్టి శానిటేషన్ పనులు, వీధి దీపాలు, మంచి నీటి సౌకర్యం తో పాటు ఎల్ ఈ డి లైట్ లు వేయాలని, అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో వక్ఫ్ ప్రొటెక్షన్ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఇస్తియాక్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లెగూడెంలో పట్టు కోల్పోయిన బీఆర్ఎస్

### – సర్పంచ్, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు కాంగ్రెస్ లో చేరిక



**బీబీనగర్: నవంబర్22, (మనం న్యూస్) :** ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు, నాయకులు పార్టీని వీడి తమ అసమ్మతిని వ్యక్తం చేస్తున్నారు. బుధవారం మండలంలోని పల్లెగూడెం గ్రామ సర్పంచ్ సప్పిడి భారతమ్మసంజీవ రెడ్డి, వార్డు సభ్యులు మెట్టు మల్లేష్, పల్లె భూపాల్ రెడ్డి భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారితో పాటు గ్రామ నాయకులు సప్పిడి నర్సిరెడ్డి, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, సప్పిడి కళ్యాణ్ రెడ్డి, పల్లె బాల్ రెడ్డి, అప్పిరెడ్డి దామోదర్ రెడ్డి, సూరకంటి నర్సిరెడ్డి, బస్వారెడ్డి, పల్లె కొండల్ రెడ్డి, మెట్టు కుమార్ లు కాంగ్రెస్ పార్టీ చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీచ్కెర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, గడ్డం బాల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సందిగారి బస్వయ్య, పార్టీ సీనియర్ నాయకులు చెరుకు అచ్చయ్య గౌడ్, బండారు ఆగమయ్య గౌడ్, సుర్వి వేణు గౌడ్, గడ్డం బాలకృష్ణ గౌడ్, మండల శాఖ అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు కొండల్ రెడ్డి, ఉపాధ్యక్షులు బలరామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మందుల సామేలుకు జనసమితి పార్టీ సంపూర్ణ మద్దతుః కోదండరాం



**తిరుమలగిరి, నవంబర్12(మనం న్యూస్):** తెలంగాణ జన సమితి పార్టీ తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న అభ్యర్థి మందుల సామేలుకు సంపూర్ణ మద్దతు అందిస్తున్నామని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోదండరాం చెప్పారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిరంకుశ పాలన సాగుతుందని చెప్పారు. చట్టం రాజ్యాంగం అనే ప్రమాణాలు లేకుండా అన్ని సంస్థలను బలహీన పరుస్తూ రాజ్యాధికారాన్ని గుప్పిట్లో పెట్టుకొని రాచరిక పాలన కేసీఆర్ కొనసాగిస్తున్నారన్నారు. ఈప్రాంతంలో మూసి ఇసుక దోపడి భూమి సెటిల్మెంట్లు ఒకే వ్యక్తి కాంట్రాక్టర్లు అన్ని మనోళ్లకె ఇవ్వాలని ప్రజలపైన పెత్తనం చేలాహిస్తున్నారని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు రీడిజైన్ పేరుతో లక్ష కోట్లు ఖర్చు చేసిన కాంట్రాక్టర్లకు డబ్బుల చెందే విధంగా చేసి లక్షల అవినీతికి పాల్పడ్డారని అయిన ఆది కూలే దశకు చేరిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉచిత విద్య, వైద్యం, ఉద్యోగుల భర్తీ, చిన్న పరిశ్రమలు, రైతులకు ఆదాయ వనరులు, సాంప్రదాయ వృత్తులకు చేయుఇవ్వాలని కేసీఆర్ అవినీతిపై విచారణ జరపాలని ప్రతిపాదనలు కూడా కాంగ్రెస్ నాయకులు ముందు పెట్టామని చెప్పారు. ఈసమావేశంలో సుంకరి జనార్ధన్, దుంపల కృష్ణారెడ్డి, కొండల్‌రెడ్డి, తిరువాని యాదగిరి, కందుకూరి లక్ష్మయ్య, బత్తుల శ్రీను, దాచేపల్లి వెంకన్న, రోశయ్య, సోమయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై అసెంబ్లీలో గళం ఎత్తే తనకు ఓటు వేసి గెలిపించండి

### – జూలకంటి రంగన్న




వేములపల్లి నవంబర్ 22( మనం న్యూస్): ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు అసెంబ్లీలో గలమెత్తి చాటడంతో పాటు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే తనకు ఓటు వేసి గెలిపించాలని సిపిఎం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగన్న ఓటర్లను కోరారు. బుధవారం మండలంలోని అన్నపరెడ్డిగూడెం, వేములపల్లి, బుగ్గబాయిగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించగా మహిళలు మంగళహారతులతోపాటు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టి పది సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఎన్నికల్లో చేసిన వాగ్దానాలను విస్మరించాలన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ ఏర్పడక ముందు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించడమే తమ ధ్యేయమని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మొట్టమొదటగా దళితుడిని ముఖ్యమంత్రిగా చేస్తానని మాయ మాటలు చెప్పి మోసం చేశారన్నారు. అదేవిధంగా దళితులకు మూడు ఎకరాల భూమి, డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తానని ప్రతి ఎన్నికల్లో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చినాక ప్రజల్లో మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రస్తుతం పోటీలో ఉన్న బీ ఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచిన తర్వాత ఏ పార్టీలో ఉంటారు తెలియని అయోమయ పరిస్థితి ఉందని అటువంటి వారికి ఓటు వేయరాదని ఆయన కోరారు. తనకు ఓటు వేసి గెలిపించినట్లయితే ప్రజా సమస్యలపై అసెంబ్లీలో తన గలమెత్తి పోరాడుతానని




ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదవారికి అందేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాతూరి గోవర్ధని, ఎంపీటీసీ చల్లబొట్ల చైతన్య, వేములపల్లి మాడుగులపల్లి మండల పార్టీ అధ్యక్షులు పాదూరి శశిధర్ రెడ్డి, రొండి శీను,జిల్లా నాయకులు నారీ ఐలయ్య, దబ్బికారి మల్లేష్, బీఎస్పీ నాయకులు పుట్టల దినేష్,క్రాంతి,మండల నాయకులు రెమడాల పరశురాములు, బిక్షం, జిల్లా ఐ ద్వా నాయకురాలు పోలె బోయిన వరలక్ష్మి,నాగమణి, పతాని శీను, సైదులు,ప్రణీత్ రెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులపై ఉక్కు పాదం మోపిన 5 లక్షలరెడ్డి జగదీష్‌రెడ్డి..

### – బిఆర్ఎస్ ఎన్ఆర్ఐ ఫోరం అధ్యక్షులు గడ్డంపల్లి రవీందర్ రెడ్డి



**నాగార్జునసాగర్ నవంబర్ 22 మనం న్యూస్:** 2014లో కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ కండువా కప్పుకున్న సమయంలో ఉద్యమంలో పాల్గొనుటకు భారత రాష్ట్ర సమితి ఉవ్వెత్తున ఉద్యమం సాగుతున్న సమయంలో పార్టీలో కొనసాగడానికి నేను 5 లక్షల రూపాయలు జగదీష్ రెడ్డికి ఇవ్వడం జరిగిందని తెలిపారు తెలంగాణ మలిదశ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అహర్నిశలు శ్రమించిన ఉద్యమకారుల మీద తన మీద మంత్రి జగదీశ్ రెడ్డి గ్రూపు రాజకీయాలకు తెరలేపుతున్నారని ఎన్ఆర్ఐ బి ఆర్ ఎస్ కీలక నేత, ఫోరం అధ్యక్షులు, కేటీఆర్ కు అత్యంత సన్నిహితులు జి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ గడ్డంపల్లి రవీందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సాగర్ లో ఆయన గృహములో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. మంత్రి జగదీష్ రెడ్డి మొదటి నుంచి ఉమ్మడి జిల్లాలో ఉన్న ముఖ్య బిఆర్ఎస్ నాయకులను మానసిక క్షోభకు గురి చేస్తున్నాడని అదేవిధంగా తెలంగాణ ఉద్యమకారులు ఎదగకుండా వారి మీద ఉక్కు పాదం మోపిన ఘన చరిత్ర జగదీశ్ రెడ్డి ది అన్నారు. మంత్రి జగదీష్ రెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రిగా ఉన్నప్పటి నుంచి గ్రూపు రాజకీయాలతో నియోజకవర్గాలను భ్రష్టపట్టించాడని మంత్రి చేస్తున్న ఆగడాలను అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్లినా కానీ లాభం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమకారులను ఉమ్మడి నల్లగొండ జిల్లాలలో లేకుండా చేసిన ఘనత కూడా మంత్రి జగదీశ్వర్ రెడ్డి కె దక్కిందని ఆయన అన్నారు. తొలి తెలంగాణ అమరవీరుడు శ్రీకాంత్ చారి తల్లి శంకరమ్మ తెలంగాణ తల్లి అని అలాంటి తల్లిని నిరాధారణకు గురిచేసిన వ్యక్తి మంత్రి జగదీష్ రెడ్డి అని అన్నారు. 2018 ఎన్నికలలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే గా నోముల నరసింహయ్యను భారీ మెజార్టీతో గెలిపించుకోవడం జరిగిందని అన్నారు. గెలిచిన తర్వాత నోముల నరసింహయ్య కూడా అదే ధోరణితో వ్యవహరించారని ఎద్దేవా చేశారు. రాజకీయంగా తన ఎదుగుదలను తట్టుకోలేక అణగదొక్కాలని మొదటినుంచి ప్రయత్నిస్తూనే ఉన్నాడని ఎన్ని కుటిల ప్రయత్నాలు చేసినా తన ఎదుగుదలను ఎవరు ఆపలేరని అన్నారు. నాగార్జునసాగర్ లో నోముల భగత్ ఎమ్మెల్యేగా చేసింది ఏమీ లేదని అతని అనుభవ రాహిత్యమే నియోజకవర్గ ఎ్తె్నానికి దారితీస్తుందని అన్నారు. తాను చేస్తున్న పలు సేవా కార్యక్రమాలతో నాగార్జునసాగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలతో మంచి సత్సంభందాలు కలిగి ఉన్నానని,ఏ ఇంటికి ఆపద వచ్చినా ముందుండి వారికి అండగా ఉంటూ నియోజకవర్గంలో మంచి, చెడు లో ఏ కార్యక్రమమైన వారి వెన్నంటే ఉంటానని ఇవన్నీ చూసి ఎక్కడ ప్రజా బలం పెరుగుతుందో అని తట్టుకోలేక తనపై మానసిక దాడి చేస్తున్నాడని అన్నారు. వీటిపై అధిష్టానం తక్షణమే స్పందించి మంత్రి జగదీశ్ రెడ్డి ఆగడాలను అడ్డుకట్ట వేయవలసిన అవసరం ఎంతైనా ఉందని లేనిపక్షంలో ఈ ఎన్నికలలో ఉమ్మడి జిల్లాలో పార్టీ తీవ్రంగా నష్ట పోతుందని అన్నారు.అయితే మీరు పార్టీ మారతారా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ కార్యకర్తలు, అనుచరుల అభిప్రాయాల మేరకు తగిన నిర్ణయం తీసుకుంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో గాలి సైదిరెడ్డి,తన్నీరు సతీష్,రెడ్డి నర్సింహ, పోతునూరు సర్పంచ్ దుర్గమ్మ శ్రీనివాస్,మలిదశ ఉద్యమకారులు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తాం..!

**-మిర్యాలగూడను అభివృద్ధికి కేరాఫ్ గా మారుస్తం..!**

**-కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఇచ్చిన హామీల అమలు..!**

**-కాంగ్రెస్ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి**





**మిర్యాలగూడ నవంబర్ 22 (మనం న్యూస్) :** నియోజకవర్గ ప్రజలకు ఉపాధి కల్పన అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టడం ఇక్కడ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే విధంగా ముందుకు సాగుతామని మిర్యాలగూడ కాంగ్రెస్ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొత్తగూడెం, హట్య తండా, దుబ్బ తండ, చింతపల్లి, కేశవ్ నగర్, టీక్యా తండా, బల్లు నాయక్ తండా, జప్తీవీరప్ప గూడెం, కొత్త సామ్య తండా, జటావత్ తండా, ధీరావత్ తండా ఇతర గ్రామాల్లో పర్యటించారు. అదే విధంగా గూడూరు గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరారు. సందర్భంగా ఆయన మాట్లాడారు. మిర్యాలగూడను అభివృద్ధికి కేరాఫ్ గా మారుస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఇచ్చిన హామీలన్ని అమలు చేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల, రుణ మాఫీ హామీలను తుంగలో తొక్కిందన్నారు. నిరుద్యోగ భృతి అంశాన్ని అటకెక్కించి ఉద్యోగ నోటిఫికేషన్లను రద్దు పరిచి వారిని వీధిన పడేసిందన్నారు. మిర్యాలగూడ అభివృద్ధి చేసేందుకు తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జ్ కర్ణాటక కోలార్ ఎమ్మెల్యే మంజునాథ్, నల్గొండ జిల్లా ఎన్నికల ఇంచార్జ్ రాజ్యసభ సభ్యులు జీసీ చంద్రశేఖర్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్, బాణావత్ శంకర్ నాయక్, కృష్ణ నాయక్, దండ ప్రభాకర్ రెడ్డి ఉన్నారు.

**మాడుగులపల్లి నవంబర్ 22 ( మనం న్యూస్)** మాడుగులపల్లి మండల పరిధి కుక్కడం గ్రామంలో ప్రైవేట్ లిమిటెడ్ విశాఖ కంపెనీ పర్మినెంట్ వర్కర్స్ మరియు కాంటాక్ట్ కార్మికులను ఐ ఎన్ టి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రగాని నాగన్న గౌడ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కలవడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా యూత్ ఐ ఎన్‌టియుసి అధ్యక్షుడు నూకపంగ నాగయ్య మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షుడు సామ వెంకన్న మైనార్టీ సెల్ నాయకుడు అఫ్జల్ విక్రమ్ చంద్రశేఖర్ రెడ్డి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు ఖాళీలు రమేష్ పరశురాం సందీప్ సాయి సతీష్ మహేష్ గోడౌన్ అధ్యక్షులు కార్యదర్శులు లక్ష్మయ్య వెంకన్న పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మూడో సారి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి



**మనం మోత్కూర్**

భారతదేశంలో రైతాంగానికి 24 గంటల కరెంటు ఇస్తున్న రాష్ట్రం ఒక తెలంగాణ రాష్ట్రమే అని తుంగతుర్తి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మోత్కూరు మండలం సదర్షాపురం దాచారం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలో మహిళలు కోలాట బృందాలతో ఆటపాటలతో యువకులు డప్పు చప్పులతో స్వాగతం పలికారు ఈ సందర్భంగా గాదరి కిషోర్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 24 గంటల కరెంటు ఇచ్చి రైతాంగాన్ని ఆదుకుంటున్న ముఖ్యమంత్రి మన కేసీఆర్ అని అన్నారు. నవంబర్ 30న కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు, ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు నేవురి ధర్మేందర్ రెడ్డి, ఎంపీపీ రచ్చ కల్పన లక్ష్మీనరసింహారెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ కొనతం యాకోబురెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, గ్రామ సర్పంచులు వర్రె కవిత శ్రీనివాస్, అండం రజిత రాజిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బీఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని గెలిపించండి



**మర్రిగూడ,( నవంబర్ 22),మనం న్యూస్ ):** సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఏ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని గెలిపించాలని చర్లగూడెంలో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎరుకల నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ చేయి గుర్తుకు ఓట్లు వేసి అధిక మెజార్టీవ్వాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఎరుకల యాదయ్య కాంగ్రెస్ , సిపిఐ నాయకులు మారగోని యాదయ్య , వల్లపు భాస్కర్, ఎరుకల జంగయ్య, సంక బుడ్డి, వెంకటయ్య ,శేఖర్ ,వెంకటయ్య అలివేలు, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

**ఇంటింటికి ప్రచారం**



మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో వెన్నమనేని శోబా రవీంధర్ రావు,బేత వెంకటేష్ అధ్వర్యంలో మునుగోడు కాంగ్రెస్ ఎంఎల్ ఎల్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి చెయ్యి గుర్తు కు ఓటు వేసి భారీ మెజారితో గెలిపించాలని ప్రచారం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వడ్డే ముత్యాలు,రావుల రాములు,వడ్డే వెంకటేష్,నక్క బుగ్గరాములు,వడ్డె యాదయ్య,బీమనగోని యాదయ్య,వాకిటి హరీష్,కావలి నాగార్జున,బండి హనుమంత్, సిరిపంగి శ్రీను , వడ్డే విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలు భ్రష్టుపట్టాయి:చెరుపల్లి సీతారాములు



**చిట్యాల:** అనేక పోరాటాలు, ఉద్యమాలు, నిరంతరం ప్రజల కోసం పనిచేసిన చరిత్ర సిపిఎం పార్టీకి ఉందని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. బుధవారం చిట్యాల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో 19 సీట్లలో సిపిఎం పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తున్నారని వీరు గెలవడం అవసరమని ప్రజలు, మేధావులు, చరిత్ర తెలిసిన వారు భావించడం తమకు కొండంత బలం ఇస్తుందని అన్నారు. పాలక పక్షాలు రాజకీయాలను భ్రష్టు పట్టించాయని ధన ప్రభావంతో అధికారాన్ని హస్తగతం చేసుకోవాలని ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. ఎవరు ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో అర్థం కాని పరిస్థితి నెలకొందని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా సొంత ప్రయోజనాల కోసం పార్టీలు మారుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు కొనసాగడం బాధాకరమన్నారు. ఉచిత కరెంటు ఇవ్వడం సిపిఎం పోరాట ఫలితమేనని సీతారాములు అన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఆరూరి శంకరయ్య, శీలా రాజయ్య, అరూరి శ్రీనివాసులు సమావేశంలో పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓటు వేయండి



**గుండాల, నవంబర్ 22, 11, 2023 మనం న్యూస్:** గుండాల, ఆలేరు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులను చూసి తనకు ఓటు వేయాలని బి ఆర్ ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రజలను కోరారు బుధవారం మండలంలోని అనంతరం సుద్దాల బ్రాహ్మణ పెల్లి రామవరం నూనె గూడెం గంగాపురం మరిపడిగా గ్రామాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ గత రెండు పర్యాయాలు బి ఆర్ ఎస్ పార్టీ తెలియగా తనను గెలిపించారని ఎమ్మెల్యేగా ఆలేరు నియోజకవర్గం లోని గ్రామాలలో సిసి రోడ్లు బిటి రోడ్లు సుద్దాల గ్రామం పారుపల్లి గ్రామాల మధ్య బ్రిడ్జి నిర్మాణం చెక్ డ్యాముల నిర్మాణం సాగునీటి కాలువలతో పాటు సీఎం రిలీఫ్ ఫండ్ ఆసరా పింఛన్లు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ అనేకం ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించాలని తెలిపారు ముఖ్యమంత్రి కేసీఆర్ అండదండలతో ఆలేరు నియోజకవర్గం ఎంతో అభివృద్ధి పరిచానని ప్రజలు మరోసారి ఆశీర్వదించి తనకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పరుస్తానని ప్రజలకు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ నెంబర్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఖలీల్ మాజీ జెడ్పిటిసి మందడి రామకృష్ణారెడ్డి గార్లపాటి సోమిరెడ్డి మార్కెట్ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్ వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్ రెడ్డి నాయకులు ఎంఏ రహీం మద్దుల బాల్రెడ్డి దారా సైదులు తోపాటు ఆయా గ్రామాల సర్పంచులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## చిరుమర్తిని భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ నాయకుల ప్రచారం



**చిట్యాల, నవంబర్ 22(మనం న్యూస్ ):** చిట్యాల మున్సిపాలిటీ లోని మూడో వార్డులో బిఆర్ఎస్ పార్టీ నాయకులు విస్తృతంగా పర్యటించి కారు గుర్తుకు ఓటు వేసి నకిరేకల్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య ని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. మూడో వార్డులోనే అధిక నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేశారని మరోసారి చిరుమర్తి లింగయ్యని గెలిపించుకుంటామని వార్డు ఓటర్లు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో జడల ఆది మల్లయ్య యాదవ్, శేపూరి రవీందర్, కూరెళ్ళ లింగస్వామి, పొన్నం లక్ష్మయ్య, బెల్లి సత్తయ్య, పాటి మాధవరెడ్డి, గుండెబోయిన సైదులు, మెండే సైదులు, జమాండ్ల శ్రీనివాసరెడ్డి, జిట్ట బొందయ్య, సామ వెంకట్ రెడ్డి, జడల రాజీవ్ యాదవ్, వల్ల మల్ల యాదగిరి, పాల బిక్షం, పబ్బం సత్యనారాయణ, మందడి జనార్దన్ రెడ్డి, పోలేపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.



పెరెపెల్లి గ్రామంలో ఎంపిపి కొలను సునిత-వెంకటెష్ గౌడ్, చిట్యాల మండలం బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు చెరుకుపెల్లి శెశిరెఖ-మహెష్ ఇంటి ఇంటి ప్రచారాన్ని నిర్వహించారు. చిరుమర్తి లింగయ్య చేసినటువంటి అభివృద్ధి పనులను వివరిస్తూ, మరొకసారి అవకాశం కల్పించి భారీ మెజార్టీతో గెలిపించాలని, మరింత అభివృద్ధి చేసేలా దీవించాలని, తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామ ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు శివ, గ్రామ ఉపసర్పంచ్ అనగంటి కిరణ్ మరియు పలువురు బిఆర్ఎస్ నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ తోనే అభివృద్ధి..!

**– మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యం..!**

**–బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు**



**మిర్యాలగూడ నవంబర్ 22 (మనం న్యూస్):** బీఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యమని మిర్యాలగూడ బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు అన్నారు. బుధవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ప్రకాష్ నగర్, నందిపాడు, ఇస్లాంపుర, సీతారాం పురం, అహ్మద్పుర ఏరియాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా మిర్యాలగూడ, దామరచర్ల మండలంలోని తుంగపాడు, కొత్తపేట తండా, టౌన్ లోని ప్రకాశ్ నగర్, 29వ వార్డు బంగారు గడ్డ నుంచి కాంగ్రెస్, బీజేపీ, సీపీఎం పార్టీ లకు కు చెందిన పలువురు బీఆర్ఎస్ లో చేరగా వారిని పార్టీలోకి ఆహ్వానించారు. సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ పాలనలో మిర్యాలగూడ నియోజకవర్గం అభివృద్ధికి వందల కోట్ల ఫండ్స్ తెచ్చి అభివృద్ధి చేసినట్లు తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజల సంక్షేమ లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. కారు గుర్తుకు ఓటేసి తనకు హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపరిచేందుకు తనను అత్యధిక మెజార్టీతో అసెంబ్లీకి పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, రాష్ట్ర నాయకులు అమరేందర్ రెడ్డి, పెద్ది శ్రీనివాస్ గౌడ్, ఐల వెంకన్న , కోల నాగరాజు తదితరులున్నారు

## ముఖ్యమంత్రి కెసిఆర్ తోటే మునుగోడు అభివృద్ధి సాధ్యం



**మనం న్యూస్ నాంపల్లి:** మునుగోడు బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సతీమణి కూసుకుంట్ల అరుణ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను ప్రాణంగా పెట్టి కొట్లాడి సాధించిన తెలంగాణలో ముఖ్యమంత్రిగా కెసిఆర్ ఉంటేనే పల్లెలన్నీ బాగుపడతాయని మునుగోడు బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సతీమణి కూసుకుంట్ల అరుణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా కోడలు స్రవంతి, కూతురు రమ్యలు కారు గుర్తుకు ఓటేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు . మహిళలకు బట్టు పెడుతూ మునుగోడు కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపిస్తే మునుగోడు ప్రాంతం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగుతుందని అన్నారు. అభివృద్ధి, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులను గెలిపించుకుంటేనే ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి, నక్క రవీందర్ , ఏడుదొడ్ల ప్రభాకర్ రెడ్డి, నక్క శేఖర్, కోరే ప్రమీల, పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, కర్నే యాదయ్య, గౌరీ కిరణ్, గంజి సంజీవ, కామిశెట్టి పాండు, పూల చక్రి, పంగ కొండయ్య, నాంపల్లి హన్మంతు, నాంపల్లి సంజీవ, గాదేపాక వేలాద్రి, నాంపల్లి సత్తయ్య, ఎదుళ్ల యాదగిరి, కర్నాటి మహాత్మ, పల్ల పర్వత రెడ్డి, కస్తూరీ రాము, జైపల్ రెడ్డి, నెరల్ల సైదులు, వంగూరి శివ, ఉడుత బీక్షం తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మందుల సామేలుని భారీ మెజారిటీతో గెలిపించాలి

**– ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు కందుకూరు సోమన్న**

**మనం మోత్కూర్:** తుంగతుర్తి నియోజకవర్గం. ఎమ్మార్పీఎస్ ప్రత్యేక ఉద్యమ రాజకీయ కార్యాచరణరాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు తుంగతుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి. మాదిగ సామాజిక వర్గానికి చెందిన మందుల సామేలుకు ఎమ్మార్పీఎస్ మద్దతునిస్తుందని. ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఉమ్మడి నల్గొండ జిల్లా సీనియర్ నాయకులు కందుకూరి సోమన్న మాదిగ. తెలిపారు .ఆయన బుధవారం మోత్కూరు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తుంగతుర్తి



నియోజకవర్గంలో అత్యధిక జనాభా గల 60 వేల ఓట్లు గల మాదిగలు ఈనెల 30న జరగబోయే ఎన్నికల్లో మాదిగ మాదిగ ఉపకులాలు ప్రజలు విద్యార్థులు ఉపాధ్యాయులు అందరూ కలిసి రాజకీయ పార్టీలకు అతీతంగా.ప్రజలకు అందుబాటులో ఉండే. స్థానికుడైన మాదిగ సామాజిక వర్గానికి చెందిన మందుల సామేలుకు తుంగతుర్తి నియోజకవర్గంలోని మాదిగ ప్రజలంతా. ఓటు వేసి గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో. ఎమ్మార్పీఎస్ మోత్కూరు మండల శాఖ అధ్యక్షులు కురెల్ల శ్రీరాములుమాదిగ.కూరెల్ల శ్రీరాములు పల్లె నరసింహ మెంటఫకీర్. సుంకిశాల యాదగిరి. మెంట నరసింహ .కురెళ్ళ అవిలయ్య .మెంటరాజు గణపాక నవీన్. మేడి నవీన్. వస్తుపుల కృష్ణ. మెంట శ్రీకాంత్. కూరెల్ల మహేష్. మేడి చింటూ. నల్ల సందీప్ ఎండి మోహిత్ కూరెళ్ళ రమేష్ దేశపాక వెంకటయ్య. మెంటల్ సునీల్. దేశపాక నరేష్. చెడిపల్లి ఆదిత్య. వెంట స్వామి .కూరెళ్ళ నిఖిల్. మెంటనరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పనిచేసే ప్రభుత్వానికే పట్టం కట్టండి...

**– ఎన్నికల ప్రచార సభలో ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి**

**వలిగొండ, నవంబర్ 22 (మనం న్యూస్):** ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వానికే పట్టం కట్టాలని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం వలిగొండ మండలంలోని పైల్వాన్ పురం, టేకుల సోమవారం, ఏదులగూడెం, ప్రొద్దుటూరు, నాతలగూడెం, దాసిరెడ్డిగూడెం, రెడ్లరేపాక, కంచనపల్లి పలు గ్రామాలలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ఇక రాష్ట్రం అంధకారమేనని వారికి అధికారం అప్పచెప్పితే కరెంటు ఇవ్వరని దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురికాక తప్పదని, ఇప్పటికైనా ప్రజలు ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం హాయంలో జరిగిన అభివృద్ధి తప్ప గత పాలకులు చేసింది ఏమీ లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వలిగొండ మార్కెట్ చైర్మన్ పైళ్ళ రాజ వర్ధన్ రెడ్డి, వంగాల వెంకన్న గౌడ్, జిల్లా నాయకులు మొగుళ్ళ శ్రీనివాస్, వలిగొండ సింగిల్ విండో చైర్మన్ సురుకంటి వెంకట్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ పడమటి మమత నరేందర్ రెడ్డి, వలిగొండ మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకటరెడ్డి, నాయకులు డేగల పాండరి, ఎలిమినేటి జంగారెడ్డి, కొమురెల్లి సంజీవరెడ్డి, సోలిపురం సాగర్ రెడ్డి, జాన్ రెడ్డి, కొంత శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

**భువనగిరి, నవంబర్ 22 (మనం న్యూస్):** భువనగిరి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డిని గెలిపించాలని 23వ వార్డు అధ్యక్షులు బండారు లోకేశ్వర్ బుధవారం గడపగడపలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మూడోసారి కూడా పైళ్ల శేఖర్ రెడ్డి ని గెలిపించాలని ఓటర్ల ను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చెందేలా చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వాన్ని మూడోసారి



అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్ల అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గాజుల బద్రయ్య, కందికొండ సహదేవ్, బుచ్చాల స్వామి, బర్రె రమేశ్, సురుపంగ సుబాష్, బండారు శివ శంకర్, గుడెంకి లక్ష్మీ నరసయ్య, దార్గయి ఎల్లేష్ పాల్గొన్నారు.

**పైళ్ల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరికలు**

భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. యాదాద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, సీనియర్ నేత వలిగోండ మండలం పహిల్వాన్పురం గ్రామానికి చెందిన వనగంటి వెంకటేష్ యాదవ్తో పాటు పలువురు గ్రామ ముఖ్యనేతలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్లో చేరారు. భువనగిరి బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో వీరంతా బీఆర్ఎస్లో చేరగా గులాబీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. బీఆర్ఎస్లో చేరిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వట్టిపల్లి పరమేష్ గౌడ్, మహమ్మద్ బాబా, గంగదారి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు రాయగిరి లింగస్వామి, బండారి మధు, చింతకాయల మహేష్, దుబ్బ నాగార్జున్, బొడ్డుపల్లి మధు తదితరులున్నారు.కార్యక్రమంలో పహిల్వాన్ పురం గ్రామ సర్పంచ్ తుమ్మల వెంకటరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఎలిమినేటి జంగారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు గూడూరు నరసింహారెడ్డి పాల్గొన్నారు.

భువనగిరి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పైల శేఖర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా భువనగిరి పట్టణంలో 8వ వార్డులో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బుధవారం చింతల వెంకటేశ్వర్రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి



మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్, కో ఆప్షన్ మెంబర్ ఇటబోయిన సబితా గోపాల్, ఎన్నారై కేటీఆర్ అభిమాన సంఘం నాయకుడు కొలను ప్రవీణ్ రెడ్డి, సామ రాజేందర్ రెడ్డి, మైనార్టీ నాయకుడు షేక్ మజా పాషా బబ్లు, జిల్లా నాయకులు కుతాడి సురేష్, వల్లపు విజయ్ తదితరులు పాల్గొన్నారు. శాసనమండలి మాజీ సభ్యులు ఎలిమినేటి కృష్ణారెడ్డి జన్మదిన సందర్భంగా బుధవారం వారి నివాసానికి వెళ్లి బిఆర్ఎస్ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పైల శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేయించడం జరిగింది.

**బీబీనగర్: నవంబర్22, (మనం న్యూస్):** రాష్ట్రంలో కారు జోరు.. భువనగిరి నియోజకవర్గంలో పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపును ఆపడం ఎవరి తరం కాదని శేఖర్ రెడ్డి కుమార్తె మాన్విత రెడ్డి అన్నారు. బుధవారం తన తండ్రికి మద్దతుగా జమీలాపేట్, జైనపల్లి, మహదేవపూర్ గ్రామాల్లో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడిచిన పదేళ్లలో ఆ గ్రామాలలో జరిగిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వాదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కొమ్మిడి ప్రేమలత సుభాష్ రెడ్డి, దేవరకొండ వేణుగోపాల్, మొరుగాడి బాలమల్లేష్ గౌడ్, ఎంపీటీసీలు ఎరుకల విజయలక్ష్మి పాండురంగం గౌడ్, తొర్పునూరి స్వప్నారాజశేఖర్ గౌడ్, పార్టీ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు పిట్టల శ్యామల శ్రీనివాస్, నాయకులు తంతరపల్లి అంజయ్య గౌడ్, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమించి పెళ్లి చేసుకున్నాడని అమ్మాయి బంధువులు కత్తులతో దాడి

**వలిగొండ, నవంబర్ 22 (మనం న్యూస్):** ప్రేమించి పెళ్లి చేసుకున్నాడన్న కసితో అమ్మాయి తరుపు బంధువులు కత్తులతో దాడి చేసిన సంఘటన బుధవారం మండల పరిధిలో చోటుచేసుకుంది. అబ్బాయి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం వలిగొండ మండలంలోని వేములకొండ గ్రామానికి చెందిన యాట నవీన్ అదే గ్రామానికి చెందిన ఎలగందుల మానసను గత పది నెలల క్రితం ప్రేమించి వివాహం చేసుకున్నాడు. వివాహం అయినప్పటినుండి కొంతకాలం హైదరాబాదులో ఉండి గత కొన్ని నెలల క్రితమే చిట్యాల మండల పరిధిలోని పెద్ద కాపర్తిలో నివాసం ఉంటూ ఓ ప్రైవేట్ కంపెనీలో పని చేస్తూ భార్యాభర్తలు జీవనం కొనసాగిస్తున్నారు. కాగా ప్రేమించుకుని పెళ్లి చేసుకున్న ఇరువురు నవీన్ ముదిరాజు కులానికి చెందినవాడు కాగా అమ్మాయి మానస పద్మశాలి కులానికి చెందిన వ్యక్తి. పెళ్లి చేసుకున్న అమ్మాయి బంధువులు వీరికి దూరంగా ఉంటున్నారు. కాగా బుధవారం వలిగొండ మండలంలోని మల్లెపల్లి గ్రామంలో నవీన్ మేనమామ మృతి చెందడంతో ఆయన అంత్యక్రియలు పాల్గొనేందుకు రావడం జరిగిందని సాయంత్రం ఐదు గంటల సమయంలో వేములకొండ నుండి ఎవరో గుర్తు తెలియని వ్యక్తుల ద్వారా ఫోన్ చేసి పిలవడంతో నవీన్ వేములకొండ గ్రామానికి వెళ్ళాడు. అప్పటికే అక్కడ మాటుకాసి ఉన్న అమ్మాయి తరుపు బంధువులు గ్రామంలోని ముత్యాలమ్మ గుడి సమీపంలో రాత్రి 7:30 ఒకేసారి కత్తులతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. మెడ భాగంలో ఇంకా ఛాతి కింద కత్తులతో దాడి చేయడంతో నవీన్ తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే గ్రామస్తులు 108 వాహనానికి సమాచారం అందించగా వలిగొండలోని రేణుక దేవి ఆసుపత్రికి తరలించారు. డాక్టర్ రాఘవేంద్ర గౌడ్ చికిత్స అందిస్తున్నారు.

7 మనం
Follow :
@Manam news
గురువారం నల్లగొండ
23 /11 / 2023
www.manamnews.com
epaper.manamnews.com
నల్లగొండ



**నాగార్జునసాగర్ నవంబర్ 22 మనం న్యూస్** నందికొండ మున్సిపాలిటీ పైలాన్ కాలనీ పిల్లర్ దగ్గర నుండి రోడ్ షో లో పాల్గొన్న నోముల భగత్ ఎమ్మెల్సీ కోటిరెడ్డి అనంతరం పత్రికా ముఖంగా మాట్లాడుతూ మున్సిపాలిటీలో తెలంగాణ ఏర్పడిన తర్వాత150 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నయని అన్నారు. ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపాలిటీ చైర్ పర్సన్ కర్ణ అనూష శరత్ రెడ్డి రాష్ట్ర నాయకులు బ్రహ్మానంద రెడ్డి వైస్ చైర్మన్ బిన్ని రమేష్ జి మధు కాటు కృష్ణ భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓటు వేయండి



**త్రిపురారం నవంబర్ 22మనం న్యూస్:** మండలంలోని కంపసాగరం గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించిన నాగార్జున సాగర్ BRS పార్టీ అభ్యర్థి నోముల భగత్ సతీమణి నోముల భవాని ఇంటింటికి ప్రచారంలో భాగంగా BRS ప్రభుత్వం సీఎం కెసిఆర్ తోనే రాష్ట్ర ప్రజలకు శ్రీరామరక్ష అని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ దూళి పాల రాంచంద్రయ్య,స్థానిక సర్పంచ్ దాసరి అడివయ్య, జిల్లా మహిళ నాయకురాలు పులిజాల జ్యోతి,గ్రామ శాఖ అధ్యక్షుడు మెదరి శ్రీను, దోరెపల్లి కొండల్, బక్కయ్య, బొల్లం సైదులు గుండెబోయిన శ్రీను, భాస్కర్, రవి, తిరుపయ్య, మైనం నాగయ్య, బుర్రి శ్రీను, సింగరపు సైదులు, కొండేల సైదులు, మీసాల కృష్ణయ్య, శ్రీను, ధనుజయ పాల్గొన్నారు.

మండలంలో కంపాలపల్లి గ్రామంలో నాగార్జునసాగర్ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ తల్లి లక్ష్మి ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం మండలం మహిళా అధ్యక్షురాలు మాధ ధనలక్ష్మి బిఆర్ఎస్ మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకటాపురం శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి కొండపై బ్రహ్మోత్సవాలు ప్రారంభం





**వలిగొండ, నవంబర్ 22 (మనం న్యూస్):** వలిగొండ మండలం వెంకటాపురం శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి కొండపై బుధవారం బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఐదు రోజులపాటు జరిగే ఈ బ్రహ్మోత్సవాలకు సంబంధించి ఆలయ ఈవో మోహన్ బాబు అన్ని ఏర్పాట్లు చేశారు. బ్రహ్మోత్సవాలకు వలిగొండ మండలం తో పాటు హైదరాబాద్ తదితర జిల్లాల నుండి భక్తులు పెద్ద ఎత్తున రానున్నందున అందుకు తగ్గట్లు తగిన ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని అతి సుందరంగా తీర్చిదిద్ది విద్యుత్ లైట్లు ఏర్పాటు చేశారు. బుధవారం శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రం పారాయణం, శ్రీ విశ్వక్సే నారాధన వాసుదేవ పుణ్యాహవచనం, రక్షాబంధనం, రుత్విక్ వరణం, అంకురార్పణం, ధ్వజపట ఆదివాసం, నివేదన, తీర్థ ప్రసాద గోష్టి తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాద్రి మోహన్ బాబు అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తల కొరకే సంక్షేమ పథకాలు



**మనం న్యూస్ నాంపల్లి:** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎరెడ్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపిలో చేరిన బిఆర్ఎస్ కాంగ్రెస్ కార్యకర్తలు వట్టి కోటి శంకర్, పచ్చిపాల లోకయ్య, గోపు రాజు, వట్టి కోటి యాదయ్య, గోపు సాయి, ఉడుత శంకర్, బుషిపాక నగేష్, తదితరులు బిజెపిలోకి చేరడం జరిగినది ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి రోజురోజుకీ ఆదరణ పెరుగుతుంది మొన్న హైదరాబాదులో జరిగిన మోడీ సభలో ఎస్సీ వర్గీకరణకు బిజెపి పూర్తి మద్దతు ఇస్తుందని ప్రకటించడంతో బహుజన బిడ్డలు సైతం బిజెపిని ఆదరిస్తున్నారు ఈ ఎన్నికల్లో మునుగోడులో బిజెపి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేసినారు ఉప ఎన్నికల్లో గెలుపొందిన బిఆర్ఎస్ నాయకులు ప్రజలకు ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చినారా ఉద్యోగాలు లేవు రేషన్ కార్డులు లేవు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదు దళిత బంధు బీసీ బందు కేవలం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే ఇచ్చినారు ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ఇస్తున్నామని ఊదరగొట్టుకుంటున్నాయి కానీ వాస్తవంగా చూస్తే అందుకు భిన్నంగా కేవలం వారి కార్యకర్తలకొ పార్టీలో పని చేసిన వాళ్లకు మాత్రమే ఒకటి రెండు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు మరి ఈ ప్రభుత్వాన్ని సూటిగా అడుగుతున్నాం మిగతా వారందరూ ప్రజలు కార కేవలం మీ పార్టీ కోసమేనా ఈ పథకాలు పెట్టుకున్నది అని బిఆర్ఎస్ పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు ఇకపోతే కాంగ్రెస్ పార్టీ ఆయన ఎప్పుడు ఏ పార్టీలో ఉంటాడో ఎప్పుడు ఎక్కడ ఆయనకే తెలియదు అలాంటిది ఆయన ప్రజలకు ఏం ఉద్ధరిస్తాడు ప్రజలు ఈ విషయాలన్నీ గమనిస్తున్నారు ఈ ఎన్నికల్లో ఓటుతో తగిన బుద్ధి చెప్తారని ధీమా వ్యక్తం చేశారు.

# లచ్య తండా సర్పంచ్ మంగ్త నాయక్ జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



**త్రిపురారం నవంబర్ 22మనం న్యూస్:** కాంగ్రెస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాల గిరిజనుల కోసం ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టిందని నేడు తండాలో ఇందిరమ్మ ఇండ్లలో నివసిస్తున్నారని లిమాజీ మంత్రివర్యులు కుందూరు జానారెడ్డిలి అన్నారు. మంగళవారం రోజు త్రిపురారం మండలం రాగడప ఎంపిటిసి అనిల్ నాయక్ ,లచ్య తండా గ్రామపార్టీ అధ్యక్షులు చంద్ నాయక్ ,నాగ్ నాయక్ , హతిరాం నాయక్ , బద్దు నాయక్ ,హరి లాల్ నాయక్ ఆధ్వర్యంలో లచ్య తండా సర్పంచ్ మంగ్త నాయక్ వారి సహచరులు మంగ్యా నాయక్ ,మంగా నాయక్ ,ఈసు , పులియా , సైదా , నాగేశ్వరరావు , అభమన్ ,దేవిలాల్ , రవి ,గ్యామా నాయక్ , ప్రత్యా నాయక్ ,ముని నాయక్ ,నామా నాయక్ ,లచ్చిరాం నాయక్ బిఆర్ఎస్ పార్టీకీ రాజీ నామా చేసి లిమాజీ మంత్రివర్యులు కుందూరు జానా రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన్నారులి వారిని జానా రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మంగ్త నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో ఉన్నటువంటి స్కీములను పేద ప్రజలకు మహిళలకు, యువతకు రైతులకు లబ్ధి చేకూరే విధంగా ఉందని అందుకే పేదల పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం మండల పార్టీ అధ్యక్షులు ముడిమల్ల బుచ్చి రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, ఎంపీపీ సలహాదారులు అనుముల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆత్మకూరు మండలంలో బీర్ల ఐలయ్య ప్రచారం



**ఆత్మకూర్(ఎం), నవంబర్ 22 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య ఎన్నికల ప్రచారం ఆత్మకూరు మండలంలో నిర్వహించారు. మండలంలోని సిద్దాపురం, కప్రాయపల్లి, మోదుబావిగూడెం, కాముని గూడెం, గ్రామాల్లో నిర్వహించారు. అనంతరం ఆత్మకూరు పట్టణంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య కు గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**బీర్ల ఐలయ్య అని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి**

ఆలేరు నియోజకవర్గంలో అధికార బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని ఆలేరు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ కోఆర్డినేటర్ రేగు బాల నరసయ్య తెలియజేశారు. ఆత్మకూరు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఆలేరు ప్రజల అభివృద్ధి లక్ష్యంగా పేదల అభ్యున్నతి కోసం అహర్నిశలు కష్టపడి ప్రజలకు అందుబాటులో ఉండి గత ఐదు సంవత్సరాలుగా ఆదుకుంటున్నటువంటి బీర్ల ఐలయ్యని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల పార్టీ అధ్యక్షులు బొబ్బల పద్మా రెడ్డి, ప్రధాన కార్యదర్శి సామ కృష్ణారెడ్డి, యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షులు మచ్చ నరసింహా గౌడ్, వెల్మజాల గ్రామ శాఖ అధ్యక్షులు కొడారి బాల్ నరసయ్య యాదవ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నుండి ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బిఆర్‌యస్‌లో భారీగా చేరిన యువత

**చండూర్ నవంబర్ 22 (మనం న్యూస్):** చండూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన బిజెపి కి చెందిన ముఖ్య కార్యకర్తలు, యువకులు జిల్లా నాయకులు కొత్తపాటి సతీష్, కౌన్సిలర్ గుంటి వెంకటేశం ఆధ్వర్యంలో బి ఆర్ యస్ యం యల్ ఏ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బి ఆర్ యస్ లో చేరారు. దాదాపు నూట యాభై మంది మందికి పైగా యువకులకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారందరూ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గారి గెలుపు కోసం కృషి చేస్తామని నినాదాలు చేశారు. పార్టీలో చేరిన ముఖ్యులలో జిట్టగోని బాలు, పగిళ్ళ శివ, వేముల పవన్, గురిజ శివ, పగిళ్ళ పవన్, కల్లెట్ల సురేష్, రమేష్, నలపరాజు శంకర్, పోలోజు సురేష్, సాయి, భూక్యా సైదులు, సురిగి శ్రీధర్, చెరిపల్లి వేణు, తలారి సాయి, పొట్టిపాక నాగరాజు, ముశం రాములు, కంచర్ల కిరణ్, పాలాది అంజయ్య, గజం ఉమేష్, చెరిపల్లి నాగరాజు, ముశం మల్లిఖార్జన్, ఇడికుడ శేఖర్,ఆడెపోజు సత్యనారాయణ, రాము, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తోకల వెంకన్న, అన్నెపర్తి శేఖర్, కోడి వెంకన్న, జిల్లా నాయకులు యెత్తపు మధుసూదన్ రావు, అన్నెపర్తి యాదగిరి, ఏనుగు వెంకట్ రెడ్డి, కొత్త అంజిబాబు, రాపోలు జగదీష్, ఇడికోజు నాగరాజు, రాపోలు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# తక్కలపల్లిలో బీఆర్ఎస్‌కు భారీ షాక్

**చింతపల్లి నవంబర్ 22 (మనం న్యూస్):** నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం తక్కలపల్లి గ్రామ ఉపసర్పంచ్ మేతరి శోభారాణి ఏసు బిఆర్ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనావత్ బాలునాయక్ సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... బిఆర్ఎస్ నాయకులు తమకు ప్రాధాన్యత కల్పించకుండా కేవలం ఇష్టారాజ్యంగా వ్యవహరించడం ద్వారా



రాజీనామా చేయడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో నేనావత్ బాలునాయక్ కి ప్రజలందరూ సంపూర్ణ మద్దతు ప్రకటించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొంతం సంజీవరెడ్డి, చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల కార్యనిర్వాహన అధ్యక్షుడు గుండ్లపల్లి నర్సిరెడ్డి, పోతగోని రామస్వామి గౌడ్, ముద్దం రవీందర్ గౌడ్, కర్రే మళ్ళప్ప, ఇ. నర్సింహా, మేతరి శ్రీనివాస్, అశోక్ గౌడ్ పాల్గొన్నారు.

ఫోట
రైట
అర్థ

## డెక్కన్ సిమెంట్స్‌లో పారిశుధ్యం పై అవగాహన సదస్సు

**పాలకీడు,నవంబర్22,మనంన్యూస్:** పాలకవీడు మండలం, భవానిపురం డెక్కన్ సిమెంట్స్ కర్మాగారంలో సంస్థ యాజమాన్య పర్యవేక్షణలో సమీప గ్రామాల మహిళలకు మరియు పాఠశాల విద్యార్థినులకు కర్మాగారం మైన్స్ రెస్ట్ షెల్టర్ ఆవరణలో ఆరోగ్యము, పరిశుభ్రత మరియు పారిశుధ్య అవగాహన సదస్సును సంస్థ వైస్ ప్రెసిడెంట్ శ్రీ యన్.శ్రీనివాస రాజు, చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ యస్.నాగ మల్లేశ్వర రావ్ , ప్రారంభించి తగు జాగ్రత్తలు తెలిపారు. ఇట్టి అవగాహన కారక్రమానికి నేరెడుచర్ల ప్రభుత్వ వైద్యులు పీ. నాగిని విచ్చేసి సంభందిత విషయాల పైన మహిళలకు, విద్యార్థినులకు విలువైన ఆరోగ్య సంరక్షణ పద్ధతుల మీద మరియు పారిషధ్యం పై అవగాహన కలిగించారు.అనంతరం అవగాహన సదస్సులో పెద్దయెత్తున పాల్గొన్న 250 మంది మహిళలు, విద్యార్థినులకు ఐరన్, క్యాల్షియం వంటి విలువైన విటమిన్లు, స్యానిటరీ లిక్విడ్, ప్యాడ్స్, సబ్బులు, న్యాప్కిన్స్, డెట్టాల్ లాంటి స్యానిటేషన్ వస్తువుల తో కూడిన ఆరోగ్య సంరక్షణ కిట్లను పంపిణీ చేశారు.

## గిరిజన ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి



**పాలకీడు,నవంబర్22,మనంన్యూస్:** భూక్యా మంజినాయక్ అధ్యక్షతన బుధవారం గిరిజన ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో భూక్య మంజీ నాయక్, ఎంపీపీ బానోతు గోపాల్ నాయక్ జడ్పీటీసీ మోతిలాల్ నాయక్,మాజీ ఎంపీపీ చోక్ల నాయక్ మాట్లాడు తూ... తెలంగాణ రాష్టంలో ఓ నియంత పాలనలో గిరిజను లకు ఇచ్చిన హామీలను విస్మరించి రోజురోజుకు మోసపూరితమైన మాటలను మాట్లాడుతూ హుజూర్నగర్ నియోజకవర్గంలో గిరిజనులపై సైదిరెడ్డి చేస్తున్న అన్యాయాలు అక్రమాలు దాడులను భూ దందాలను బుద్ధి చెప్పేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా గిరిజనులందరూ తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు తేజావత్ సైదులు నాయక్, నియోజకవర్గ ఎస్టీ సెల్ సలహా దారులు తేజావత్ రవి నాయక్ మాజీ జెడ్పిటిసి పద్మాబాయి సర్పంచులు వీటి నాయక్, భాస్కర్ నాయక్ కృష్ణ ఎంపీటీసీ రవి నాయక్, రాములు నాయక్, రాముడు నాయక్ వెంకటి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు



**ఆత్మకూరు(ఎం), నవంబర్ 22( మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్ము మచ్చగిరి, కందడి నర్సిరెడ్డి, గ్రామ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మేడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ నెంబర్ కొమ్ము రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు సామ నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు నిమ్మారెడ్డి నరేందర్ రెడ్డి, గునవేణి సైదులు, మేడి బాలకృష్ణ, జన్నపాల శేఖర్, మేడి స్వామి, కొమ్ము సంతు, వంగపల్లి నరేష్, మంగ శ్రీనివాస్, నర్సింగరావు, నరేష్, సహదేవ, ఆనంద్, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి హుండీ లెక్కింపు



**భువనగిరి, నవంబర్ 22 (మనం న్యూస్):** భువనగిరి మండలం అనంతరం గ్రామ పరిధిలోని శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవస్థానంలో నేడు దేవస్థానం హుండీని లెక్కించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి నరేందర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ సిబ్బంది ఉదయం 10:30కు సకాలమునకు హాజరుకావాలని ఆయన ప్రకటనలలో కోరారు.

# బీఆర్ఎస్ హయాంలో పేదలకు ఇండ్లు లేవు, యువతకు ఉపాధి లేదు..

**- మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మోత్కుపల్లి నర్సింహులు.**

**-ఆలోచించండి.. కుంభం అనిల్ కుమార్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించండి.**



**బీబీనగర్: నవంబర్22, (మనం న్యూస్) :** పదేండ్ల బీఆర్ఎస్ హయాంలో కనీసం పేదలకు ఇండ్లు, యువతకు ఉపాధి అవకాశాలు కూడా కల్పించడం చేతకాని దద్దమ్మ ప్రభుత్వమని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మోత్కుపల్లి నర్సింహులు అన్నారు. బుధవారం గూడూరు, జైనపల్లి, అన్నంపట్ల, ఎర్రబేటితండా, భట్టుగూడెం గ్రామాల్లో భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ తన ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మోత్కుపల్లి నర్సింహులు, మాజీ జడ్పీచైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన పైళ్ల శేఖర్ రెడ్డి నియోజకవర్గంలో భూదందాలపై పెట్టిన ధ్యాస, ఇక్కడి ప్రాంత అభివృద్ధిపై పెట్టి ఉంటే బాగుండేది అని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో జరిగిన అభివృద్ధి తప్ప కొత్తగా ఏమి కనిపించడం లేదన్నారు. కేంద్రం నుంచి వచ్చిన నిధులు, హెచ్ ఎం డీఏ పరిధి పేరుతో గ్రామ పంచాయతీల పైసలే రాష్ట్ర ప్రభుత్వం వాడుకోవడం సిగ్గుచేటన్నారు. ప్రజలు బాగా ఆలోచించి కాంగ్రెస్ కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తే ఏ ఒక్క గ్రామంలో ప్రభుత్వ భూమి మిగల కుండా అమ్మకానికి పెట్టి దోచుకుంటారని అన్నారు. జైనపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, గడ్డం బాల్ రెడ్డి, నిఖిల్ రెడ్డి, సీనియర్ నాయకులు సందిగారి బస్వయ్య, కొలను సత్యమణి శ్రీనివాస్ రెడ్డి, సుర్వి వేణు గౌడ్, గోలి నరేందర్ రెడ్డి, బండారు ఆగమయ్య గౌడ్, చెరుకు అచ్చయ్య గౌడ్, గడ్డం బాలకృష్ణ, మండల శాఖ అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, నాయకులు అంబటి సుబాష్ రెడ్డి, శ్రీనివాస్, కడెం రాజేష్ బాబు, బద్దం వాసుదేవ రెడ్డి, దూడల మధు, వీరునాయక్, చందూనాయక్, రాజెందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



**వలిగొండలో రాజగోపాల్ రెడ్డికి ఘన స్వాగతం...**

**వలిగొండ, నవంబర్ 22 (మనం న్యూస్)** భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డిని గెలిపించాలంటూ మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. బుధవారం రాత్రి వలిగొండ మీదుగా భువనగిరికి వెళుతున్న రాజగోపాల్ రెడ్డికి వలిగొండ కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. అనంతరం ఆయన పట్టణ కేంద్రంలోని పలువురిని పలకరించి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను తెలియజేస్తూ కుంభం అనిల్ కుమార్ రెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బొర్రాయి పాలెం గ్రామంలో బూత్ కమిటీ సమావేశం

**త్రిపురారం నవంబర్ 22మనం న్యూస్:**ఎన్నికల ప్రచారం లో భాగంగా ఈ రోజు త్రిపురారం మండల బోర్రాయి పాలెం 284 బూత్ లో గ్రామ సర్పంచ్, పార్టీ అధ్యక్షులు ముఖ్య నాయకులు బూత్ కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి, సభ్యులకు దిశ నిర్దేశం చేసిన తెలంగాణ రాష్ట్ర ట్రై కార్ చైర్మన్,నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కలకొండ వెంకటమ్మ, సైదయ్య, మాజీ BRS మండల ప్రధానకార్యదర్శి రాయన బోయిన వెంకటేశ్వర్లు, బొర్రాయిపాలెం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ బిట్టు నరసయ్య, సీనియర్ నాయకులు ఎర్రబోయిన కోటయ్య, కలకోండ అంజమ్మ, బ్రహ్మ, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు గద్దల సైదయ్య, కొండేటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## మేళ్లచెరువు మండలంలో కారు జోరుగా ప్రచారం



**మేళ్లచెరువు మండలం నవంబర్ 22 (మనం న్యూస్):-** హుజుర్‌నగర్ నియోజకవర్గం, మేళ్ళచెర్వు మండల పరిధిలోని కందిబండ, వెల్లటూరు, మేళ్లచెరువు గ్రామంల లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన..హుజుర్ నగర్ ఎమ్మె ల్యే, నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సైదిరెడ్డి, కాసోజు శంకరమ్మ అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జి బాణోత్ రమణా నాయక్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకు లు, మండల, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు,మహిళలు కోలాటాలతో ఆట పాటలతో ప్రధాన వీధులలో భారీ ర్యాలీ నిర్వహించినారు. కందిబండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆరు కుటుంబాలు ఎస్.కె లాలు, నకిరేకంటి వెంకటేశ్వర్లు,భూక్యా నాగులు, మాచర్ల వెంకన్న మరియు వారి అనుచరులు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గారి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది.
ఈ కార్యక్రమంలో మండల నాయకులు, మండల, గ్రామాల ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే



**కోదాడ,నవంబర్ 22(మనం న్యూస్):** రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో అధికారంలోకి వస్తుందని నల్గొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.బుధవారం పట్టణంలోని 28 వార్డులో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ ఐక్య వేదిక నాయకులు పంది తిరుపతయ్య తోపాటు వంద మందికి పైగా కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎంపి ఉత్తమ్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో క్యాంపెనింగ్ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ కేఎల్ఎన్ ప్రసాద్,కాంగ్రెస్ నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి ,భాషబోయిన భాస్కర్,ఒంటిపులి వెంకటేష్,తోట శీను,యూత్ అధ్యక్షుడు దేగ శ్రీధర్,నెమ్మాది నవీన్,మద్దిబోయిన శ్రీహరి,నల్లాని వీరేష్,ఏర్పుల శ్రావణ్,సోమపపంగు శ్రీను,ఇంద్ర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉత్తంకుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి



**హుజూర్ నగర్,నవంబర్22,మనంన్యూస్:** హుజూర్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిని అత్యదిక ఓట్ల మెజారిటీ తో విజయం సాధించాలి అని ప్రచారం లో భాగంగా 220 వ బూతు లో ప్రచారం నిర్వహించడం జరిగింది. ప్రచారం లో బుధవారం హుజూర్ నగర్ ఎంపీపీ గూడేపు శ్రీను ,బూత్ అధ్యక్షులు సులువ చంద్ర శేఖర్ పాల్గొని,వారు మాట్లాడుతూ నవంబర్ 30 న జరిగే ఎన్నికలలో ఓటర్లు అందరూ హస్తం గుర్తు మీద ఓట్లు వేసి అత్యదిక ఓట్ల మెజారిటీతో విజయం సాధించేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ పిన్నిని సంపత్ కుమార్ కాంగ్రెస్ నాయకులు అజీజ్ పాషా జింజిరాల సైదులు , సిపిఐ నాయకులు గుండు వెంకటేశ్వర్లు, కంబాల శ్రీను,220 బూత్ అధ్యక్షులు సులువ.చంద్ర శేఖర్,బూత్ సభ్యులు ఓర్స్ వెంకన్న, తోట కృష్ణమూర్తి, తోట ఉపేందర్ , గజవెల్లి వెంకటేశ్వర్లు, ములకలపల్లి రాము, కోడి వినయ్, ములకలపల్లి ఉపేందర్, గణపార సైదులు, కల్లూరి తిరుపతయ్య, పగిళ్ల సోమేష్ తదితరులు పాల్గొన్నారు.. 229వ బూత్ 14వ వార్డులో అధ్యక్షులు కోల్లపూడి యోహాన్ గారి ఆధ్వర్యంలో ఉత్తంకుమార్ రెడ్డి గారి గెలుపు కొరకు 100 మందికి పైగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో భారీ ర్యాలీ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి సిపిఐ నాయకులు కంబాల శ్రీనివాస్ దేవారం మల్లేశ్వరి గుండు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు..

## ఎమ్మెల్యే సైదిరెడ్డీ గెలుపును ఆకాంక్షిస్తూ గడపగడపకు ప్రచారం



**హుజూర్ నగర్,నవంబర్22,మనంన్యూస్:**ఎమ్మెల్యే సైదిరెడ్డీ గెలుపును ఆకాంక్షిస్తూ గడప గడపకు ప్రచారం లో బాగంగా బుధవారం 219,220 బూత్ ల లో ఎమ్మెల్యే సైదిరెడ్డి సతీమణి రజిత సైది రెడ్డి , వార్డ్ కౌన్సిలర్ ఆస్మా నసీర్ , కౌన్సిలర్ అట్లూరి మంజుల అమర బోయిన గంగరాజు వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు గా వార్డు అధ్యక్షులు పుష్పా , సయ్యద్, గోపీనాథ్ రెడ్డి, విజయ ,మామిడి హరిప్రసాద్,కొరివి వీరయ్య ,రహీమ్ , ఇతర బూత్ కమిటీ సభ్యులు అలివేలు,శ్రీదేవి,పూజ, లక్ష్మి, కళ్యాణి, అంజయ్య, పద్మ, భవాని, నర్సమ్మ , సతీష్, గోరి,అనిత, లాలమ్మ,నవీన్, సామ్రాజ్యం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.